
# ఇనసల్ట్

యస్. రాజయ్య



సిటీలో అదొక కూరగాయల మార్కెటు. ఉదయాన్నే హోల్‌సేల్ వాళ్ళు వేలంపాటలో కూరగాయలు కొని రిటేలు వాళ్లకు అమ్ముతారు. ఇక రిటేలు వాళ్లు మార్కెటులో వేసుకుని పొద్దస్తమానం అమ్ముతారు. కూర్చొని విసిగిపోయి, కస్టమర్లతో అరిచి సంధ్యవేళ ఇంత మత్తు పడనిది వారికి నిద్ర రాదు.

ఇక మధ్యాహ్నం భోజనం తెచ్చుకుంటే, దుకాణం మీద కూర్చుని కస్టమర్లను చూసుకుంటూ గంపలడ్డంపెట్టుకుని తింటారు. తెచ్చుకోకపోతే హోటల్ నుండి పప్పు అన్నం తెప్పించుకుంటారు. సూర్యాస్తమయం కాగానే దినమంతా అమ్మిన డబ్బులు లెక్కజూసుకుని వాళ్లకిష్టమైన మత్తులో తులతూగుతారు.

పెంటమ్మ, బాలమ్మ ప్రక్క ప్రక్క దుకాణదారులు. ఒకరు దుకాణం మీద లేకపోయినా ఇంకోరు చూసుకుంటారు. కస్టమర్లెవరూ లేకపోవడంతో కబుర్లలో పడ్డారు.

''పెంటక్కా! బాల నీ దగ్గరకొస్తలేడట కదనే'' అంది బాలమ్మ.

''వానిమీద దుమ్ముపడ, మన్నుపడ, రాయిపడ, రప్ప పడ, ఆ వొగలాడి దగ్గిరకే పోతున్నడేమో! నన్ను తిప్పలు పెట్టేవాడే కాని తిండిపెట్టడు కదా'' చిరుకోపంగా అంది పెంటమ్మ.

''ఏదీ? దాని దీగ్గరకు కూడ పోతలేడట! నేనడిగిన, ఒట్టుకూడ తిన్నది''.

''మరి యాడసచ్చిండో! ఆని అరచేతుల మూడు చక్రాలున్నవి. ముల్లోకాలు తిరుగుతడు. తీన్ చక్కర్ త్రిలోక్ సంచారి! ఊకెనే అన్నారా పెద్దలు''.



## బాయ్‌ఫ్రెండ్స్‌లేని రూపాలి

టాటా ఇండికా, బ్రిటానియా యాడ్స్‌లో చమక్కని మెరిసే రూపాలి సూరి పనిలోపనిగా బాలీవుడ్‌లోకి వచ్చేసింది. 'వైఫ్ హైతో లైఫ్‌హై' సినిమాలో రెచ్చగొట్టే చూపులతో నటించేసిన రూపాలికి ఫ్యూచర్ బాగానే వున్నట్టుంది. 'సినిమాల్లోకి నేను ఆషామాషీగా రావాలనుకోవడంలేదు తెలుసా? యాక్టింగ్ కోర్స్ కూడా చేశాను. యాష్ చోప్రాతో పని చేయాలనేది నా కల' అంటోంది. మగవాడి సెక్సీతనమంతా అతని సింప్లిసిటీలోనే వుంటుందని స్టేట్‌మెంట్స్ ఇస్తున్న రూపాలికి ఇంతవరకూ బాయ్‌ఫ్రెండ్ లేడట. ఎందుకంటే నూటికి నూరుశాతం తనకోసమే టైం వెచ్చించే వాడితోనే స్నేహం చేస్తుందట! దొరుకుతాడో లేదో అలాంటివాడు!

''ఊగి ఊగి ఉయ్యాల కట్టిన దగ్గిరనే ఆగుత దట. గట్లనే ఎన్నిరోజులు పోయినా నీ దగ్గరకే వొస్తడు.''

''నాకు పిచ్చిలేసినట్లున్నదే, ఫోను అయినా చేసి పాడువడుతలేదు. ఆ పిల్లగాన్నిపోయి, లీడర్ల ఇండ్లల్ల అడిగిరారా అంటే ఆడు పుస్తకాలు పట్టుకుని కూసుంటడు''.

''మొన్నటిదాకా వోట్లల్లదిరిగె. జిందాబాద్, ముర్దాబాద్ అనుకుంట. ఇగ ఆ స్ చ్చే ఓట్లల్ల నిల బడమను. యం.ఎల్.ఏ. అయితే ంత్రి అయినా కావొచ్చు. ఇక చూసుకో అప ప పెంటక్క డిమాండ్! బంగళా, కారు నౌక ఒక్కటేంది? మాయసోంటోళ్ళు కంటికి కూడా ! పరారు'' అంది బాలమ్మ నవ్వుతూ.

ఆ మాట వినగానే పెంటమ్మ కిసుక్కున నవ్వి ''ఎంత ఉన్నా నాపని నాదే, ఆడి పని ఆడిదే, నా కష్టం జేసికుని నేనే బ్రతకాలే, పిల్లలను సాదుకో వాలె. ఆ మంత్రిపదవి ఊసిపోయినంక ఇగిలిస్తరు. అయినా వాడు ఏం జేస్తున్నడని? తెల్ల బట్టలేసుకుని సోగ్గాడి మాదిరిగె తిరుగుతాడు. సాయంత్రం ఎవ డన్నా పోపిస్తే తాగి, అది సాలలేదని తాగనికే పైసలి య్యమని నా పానం తీస్తడు''.

''పైసలియ్యరని అట్లా కొట్టాట పెట్టుకున్న ప్పుడు 'దాని' దగ్గిరకు పొమ్మనరాదె'' వెటకారంగా అంది బాలమ్మ.

''బాగా చెపుతవు బంగారు బాలమ్మ! నీయ సొంటిది మొగన్ని అమ్మి బర్రెను తెచ్చుకుందట!''

ఇద్దరు నవ్వుకున్నారు.

ఇంతలో పెంటమ్మకు గిరాకి వచ్చింది.

''టమాటలెట్లమ్మా''

''ఇరవై రూపాయలు''

''పన్నెండుకిస్తవా?''

''టమాట తినే ముఖమేనా నీది? మురిగిపోయి నయి. బుడ్డిపోయినయి అక్కడ పారేస్తరు, ఏరుకపో, పూట గడస్తది''

''ఏందమ్మో, శానా మాట్లాడుతున్నవో, అడిగి నము. ఇస్తే పడదని చెప్పు. ఏర్కతినేటల్ల లెక్క కన బడుతున్నమా మేము'' సణుక్కుంటూ వెళ్ళిపోయా డతను.

''ఈని ముక్కుల్లో తొక్కు, యాడికెళ్ళి వస్తరో ఏమో! తోక తొండెము తెల్వని ముండాకొడుకులు. ఏ కాలమునుంచో టమాట ఇరవై రూపాయలకు మంట మండుతుండె. ఇగ పన్నెండు కియ్యమంటే నాకు కోపం రాదా''

పెంటక్కా! నీ గిరాకులందరికి నోరు ఉండొద్దని దేవున్ని మొక్కుకోయే, అన్నట్లు మీపిల్లగాడు ఏం సదుతున్నడే'' అంది బాలమ్మ.

''కాలేస్... కాలేస్‌ల సదుతున్నడే, ఒకని జోలికి పోడు, కాలేస్, ఇల్లు, పొస్తకాలు'' ఆమె కళ్లల్లో గర్వం తొణికిసలాడింది.

''బాగ సదివిస్తన్నవక్కా! ఈ కూరగాయల దుకాణమ్మీద''

''ఆ మొద్దుమొదలార. పిడికెడు మీసాలు పెట్టుకు తిర్గుతడుగాని నాకెందుకు పనికిరాడు. ఒక్క పైస కూడా సంపాయించడు'' మొగుణ్ణి తిట్టిపో సింది.

''ఆ నీకేంగావాలమ్మా'' దుకాణం ముందున్న కస్టమర్ని అడిగిందిపెంటమ్మ.

''వెల్లుల్లి ఎలా ఇస్తున్నావ్''

''పదిహేను రూపాయలు''

''ఒక కిలో యివ్వు''

మేడం వెల్లుల్లి గడ్డలు సంచిలో వేసుకుని పది హేను రూపాయలిచ్చింది.

''ఇంకా నలభై అయిదు రూపాయలు యియ్యి'' చెయ్యి చాచి నోరు తెరిచి అడిగింది పెంటమ్మ.

''అన్నీ కిలోలలాగ అమ్మినప్పుడు ఈ వెల్లుల్లి మాత్రం పావుకిలో ధర చెప్పావా?'' అందావిడ విసుగుతో.

''నువ్వెప్పుడు బజారు మొఖం జూసినట్లు లేవు. పదిహేను రూపాయలకు కిలో ఎల్లిగడ్డలొ స్తాయి? ఉట్టిమీద కూడు తిని ఊరుమీద తిర్గేటోల్లకు ఇంట్ల ఖర్సు ఏమి ఎరుకైతది. బజార్ల ధరలేమి ఎరు కైతయి. ఎల్లిగడ్డలు పావుకిలో ధర చెపుతారు గని, నువ్వు కిలో అడిగితే కిలో ధర చెపుతుంటిని'' అంది పెంటమ్మ ముఖం చిట్లించుకుని.

మేడంకు బి.పి. సర్రున పెరిగినట్లుంది పెంటమ్మ మాటలకు. గబుక్కున వెల్లుల్లి గడ్డలు అక్కడ కుమ్మరించి వెనుతిరిగింది మారుమాట్లాడ కుండా. అట్లా కుమ్మరించిపోగానే పెంటమ్మ ముఖం కందగడ్డలా మారింది.

''కొననీకొస్తరో బజార్ల వాణ్ణి, వీణ్ణి సూడనికె వొస్తరో. ఈ బోనగిరి బొమ్మ కుమ్మరిచ్చిపోతే, ఎవడు సదుర్తడో దీని మొగడు''.

మేడం చెవుల్లో ఆ మాటలు గింగురుమన్నాయి.

గుండెల్లో ఈటెలు గుచ్చినట్లయ్యింది. కాళ్లకింద భూమి కదిలిపొయ్యినట్లుగా అనిపించింది. కూరగా యలమ్మితో పోట్లాటకు దిగితే ఏం జరుగుతుందో తనకు తెల్సు. అడుసు తొక్కనేల కాలు కడుగనేల అన్నట్లవుతుంది. దేవుడున్నాడు చూడటానికి అను కూంటూ గబగబా కనుమరుగైంది.

''నువ్వేందక్కా! అందరు తెల్సినోళ్లే వొస్తారా మార్కెటుకి. తెలియనోళ్లకి సంజాయించాలే'' అన్నది

బాలమ్మ.

''నీకు తెల్వది. బాలా! గిరాకులు మనలను ధోకా చేయాలనుకుంటరు. వాళ్లకంటే మనం ఉషారుండాలే. ఉండకపోతే జుట్టుకు ఉల్లిగడ్డలు కట్టిపోతరు'' అన్నది పెంటమ్మ.

''నీవు ఏది చెప్పినా కిలో ఇసాబ్ చెప్తవు కదనే? ఎల్లిగడ్డ కూడా కిలో ఇసాబ్ అనుకుని పదిహేను రూపాయలిచ్చిందేమో అవి పావు కిలో ఇసా అని ఆమెకేమి తెల్సు''.

''అది బుడ్డపిల్లనాయె, పావు కిలోరేటుకు కిలో ఎల్లిగడ్డలు కొట్టేస్తామని చూస్తది. అది తీవ్రంగా కుమ్మరించిపోతే, ఇక్కడెవడున్నడమ్మ దాని మొగుడు ఎత్తనికె''

బాలమ్మకు గిరాకి రావడంతో అటు తిరిగింది.

''సాంబారు పొడి, రసం పొడి దొరుకుతాయా మీ దగ్గిర''

అన్నాడొక పద్దెనిమిదేళ్ల కుర్రవాడు.

''లేదు, లేదు. ఇక్కడ కూరగాయలే అమ్ముతరు. అవతలికి నడు'' అంది బాలమ్మ.

అతడు వెళ్లిపోగానే ''నీవుకాబట్టి నిమ్మలంగ చెప్పినవు. నేనైతే ముక్కు పిండేత్తును'' అంది పెంటమ్మ.

''మనం బజార్ల కూసున్నమక్కా, రకరకాల గిరాకులొస్తరు. అందరికి అర్ధమయేటట్టు, మనస్సు నొప్పించకుండా చెప్పాలె.''

''నీలెక్క మెత్తగుంటె నెత్తిమీద కాలు పెట్టి తొక్కుతరు గిరాకులు''.

''పోయిన ఎండకాలంల అట్లనే అయిందక్కా! నలుగురైదుగురు ఒయిసు పోరగాళ్లు వొచ్చింండ్రు. నేనప్పుడు మామిడి పండ్లమ్ముతున్న. ఒకడు కాయలా పండ్లా పిసికి సూడనా అన్నడు. నా గుండె జల్లుమన్నది. కాయలైనా పండ్లయినా మీకు నేనమ్మను అంటిని. ముసిముసి నవ్వులు నవ్వుకుంటా పోయింండ్రు దొంగ గాడిదకొడుకులు'' బాలమ్మ చెప్పింది తన అనుభవాన్ని.

సాయంత్రమైంది. మార్కెటులో దీపాలు వెలిగాయి. డబ్బులు లెక్కపెట్టి తను కూర్చున్న గోనె తట్టు మీద పెట్టి ఓ రెండు వందల గ్రాముల తూకం పెట్టింది బరువుగా పెంటమ్మ

కమీషను బాలయ్య అటుగా వెళ్తుంటే పిలిచింది. అతడికి పదునాలుగేళ్లుంటాయి. అందరికి కమిషన్ బేసిస్ మీద ఏది కావాలంటే అది తెచ్చిపెడతాడు కూర్చున్న దగ్గిరకు. వంద రూపాయలు వాడికిచ్చి, కుడిచేతి చూపుడు వేలుని పైకెత్తి చూపించి 'ఒకటి' అంది పెంటమ్మ.

''నాటా, బ్రాండా!'' అడిగాడు బాలయ్య.

''దేశిల ఏమి కలుపుతరో దేవునికెరుక, పండ్ల నాగయ్య దేశి తాగి పుటుక్కుమన్నడు. నీకు తెల్వదారా, బాలయ్యా కోటరు బరండీసాలు బిడ్డా''

''అదేందత్తా, ఏమి కలుపుకోకుంటనే 'ఆపు' తాగేదానివి ఇప్పుడు తగ్గించేసినవా'' అన్నాడు బాలయ్య ఆశ్చర్యపోతూ.

''ఆడి సదువు సల్లగుండ! ఎన్ని పైసలైనా సరిపోతలేవు. వాని అయ్యేమో లీడరుగిరి చేసుకుంట ఊర్ల మీద తిరుగుతుంటడు. ఈడేమో పుస్తకాలు పట్టుకుని కాలేస్‌ల పొంట తిరుగుతడు. నడుమ నాకొచ్చిందిరా సావు'' అంది బాధగా బాలయ్యతో.

''ఊహూ, కొడుకు కొలువై జీతం తెస్తే కట్టలక్కట్టలు తీసుకొని జుర్రు సంచిల దోపుకోవా? అన్నాడు బాలయ్య నవ్వుతూ.

''వాడు నాకిస్తాడురా? ఏడ వున్నదో కట్టలు లెక్కబెట్టుకునేది, పర్సుల ముర్సుకుంట పెట్టుకునేది. కష్టమొకరిది, సుఖమొకరిదిరా తండ్రీ!'' అంది.

''ఇప్పుడు ఆయనకు కావాల్సినయన్నీ సూస్కుంటున్నవు గద అత్తా! ఆయనకు గంత తెల్వదా, రూపయలన్నీ నీకే యిచ్చి చేతి ఖర్సుకు తీసుకుంటడులే. బాధపడకు'' అనుకుంటూ వెళ్లిపోయాడు బాలయ్య.

కాసేపయింతర్వాత బ్రాండీ క్వార్టరు బాటిల్, పకోడీ పొట్లంతో తిరిగి వచ్చాడు. రెండు తీసుకుంది.

''ఎంతరా బాలయ్యా నీ కమీసను?'' అడిగింది పెంటమ్మ.

''అయిదత్తా!''

''ఇదేందిరో, చారాన కోడికి బారాన గరంమసాల'' అన్నట్లు.

''ధరలు పెరిగినయి గద అత్తా!''

''కొత్తగానారా నీతో తెప్పిచ్చుకునేది? ఇదిగో రెండు తీస్కో'' అంది. రెండు రూపాయలు తీసుకుని సణుగుతూ వెళ్లిపోయాడు బాలయ్య.

సీసా మూత తీసి గటగటా నాలుగు గుటకలు గొంతులో పోసుకొని పకోడి నములూ వుంది.

ప్రక్కన డబ్బులు, బ్రాండి తాగడం, పకోడి నంజుకోడం, నిశితంగా గమనిస్తున్నాడు ఓ గిరాకి ఎదురుగా నిలబడి.

''ఏం బ్రతుకురా వీళ్లది? బంగారు బ్రతుకు!'' పక్కనున్న నోట్ల కట్టను చూసి సుమారు అయిదు వందలుంటాయని అంచనా వేసుకున్నాడు.

ఎంత చదువుకున్నవాడైనా రోజుకు అయిదు వందలు సంపాయిస్తున్నాడా! ఉద్యోగాలు దొరకడమే కష్టంగా వుందే! భేషజాలకు పోకుండా చదువుకున్న వాళ్లు కూడా ఇలా కూరగాయలు అమ్ముకుంటే హాయిగా బ్రతికిపోరూ! సిగ్గు బిడియం లేకుండా, తాను చదువుకొన్నాననే సంగతి మర్చిపోయి నిరుద్యోగ యువకులు ఇలాంటి చిన్నచిన్న వ్యాపారాల్లో దిగాలి. పది చదివినవాడు కాలరెగరేసుకుని తిరిగి, నేను కూడా చదువుకున్నాను, చిల్లర కూరగాయల వ్యాపారం చేస్తానా? అంటూ రోడ్ల వెంట తిరుగుతూ తల్లిదండ్రులకు భారమౌతున్నారు.

''ఏం కావాలయ్యా! చెట్టులెక్క నిలబడ్డవు నాముంగట!'' పెంటమ్మ పిలుపు వినబడగానే ఈ లోకంలోకి వచ్చాడతను.

మళ్ళీ రెండు గుటకల బ్రాండీ పోసుకుని పకోడి నమిలింది పెంటమ్మ.

''వంకాయలు కావాలమ్మా''

''కిలో ఇరవై. ఎన్ని గావాల్నో చెప్పు.

''కిలో ఇరవయ్యా'' అన్నాడు రెట్టించి అతను.

''ఔ. చెవులినబడతలేవా? ఏమైనా మందుగట్టినవా ఏంది?''

''మందు నువ్వు కొడుతున్నావు! నన్నంటావేమిటి?''

''ఔనయ్యా, నా సొమ్ము, నేను తాగుతున్నాను. నీకొచ్చిన బాదేందయ్యా, వంకాయలడిగి, నేను తాగుతున్నానంటావా? లెక్క తప్పిన మాటలు మాట్లాడొద్దు. తాగిన మాటలు నా దగ్గిర అసలు పని



## సల్మాన్‌తోనా...నెవర్...

రాజకీయాల్లోనేకాదు, సినిమాల్లో కూడా శాశ్వత శత్రుత్వాలు వుండవని చెప్పుకుని పట్టుమని పదిరోజులు కూడా కాలేదు. ఇంతలోనే అది అబద్ధమని తేలిపోయింది. సల్మాన్‌తో తను కలిసి నటించేదిలేదని ఐశ్వర్యారాయ్ తేల్చిచెప్పేసింది. నిఖిల్ అద్వానీ తీయనున్న కొత్త సినిమాలో వీళ్లిద్దరూ నటిస్తున్నట్లు ముందు వార్తలు వచ్చాయి. సల్మాన్‌తో తన తెగతెంపులు అన్నీ ఆలోచించి చేసుకున్నదని, ఇపుడా నిర్ణయంనుంచి వెనుతిరిగే ప్రసక్తిలేదని ఐషూ చెబుతోంది. అన్నమాట తప్పడం తన ఇంటావంటాలేదని కూడా అంటోంది. ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు సంజయ్‌లీలా భన్సాలీ సినిమానే కాదన్నాను. సల్మాన్ అనగా ఎంత... అంటూ ముక్తాయింపు పలికింది ఐషూ.

కిరావు.''

''వంకాయ రేటడిగితే, నన్ను మందు కొట్టినావా అంటవా, సాయంత్రమైతే కన్నుమిన్ను కానరాదు మీకు'' అన్నాడతను.

''ఏందాయ్య, ఏం మాట్లాడుతున్నావు! నేను నీకు కన్నుగొడుతున్నానా? నూటొక్క జిల్లాలకంద గాడవి. ఒక కాలు నాచారం బోతనంటది. ఇంకో కాలు నాకేం గావాలంటది. నా సంగతి నీకెరుకలేదు. ఈ మార్కెటుల పెంటమ్మ అంటే పేరెల్లి పోయింది. నా చెప్పుకాలికి పేరు బెట్టినోడు లేడు'' పెంటమ్మ అలా వాగుతుంటే ఎదుటి మనిషికి కూడా కోపమొచ్చింది.

''ఏయ్, పిచ్చిముండ! పిచ్చిపిచ్చిగా మాట్లాడకు'' అన్నాడు కోపంగా. ఇహ దీని దగ్గిర కూరగాయలు కొనుక్కోవద్దని బయలుదేరడానికి వెనుతిరిగాడు.

''అరేయ్, నేను పిచ్చిదాన్నా, ఇంక జూసుకో నా పిచ్చితనం జూపిస్తా'' అంటూ టమాటలు అతని మీదికి విసరసాగింది వీపుపై మూడు పడినై. ఏమిటా అని వెనుతిరిగి చూసేసరికి భద్రకాలిలా కూరగాయలమ్మి టమాటాలు తనపైకి విసురుతోంది. ముందు భాగంలో కూడా మూడు నాలుగు తగిలినయ్యి.

'ఏయ్, ఏందివయ్యా, ఆడదానితో ఎట్లా మాట్లాడాల్నో తరీఖ తెల్వదా నీకు. సదుకున్నోని లెక్కున్నవు. నీకు అక్కచెల్లెండ్రు లేరా? దుకాణం మీద ఆడోళ్లు కూసుంటే ఆళ్లకు మొగదిక్కు లేదనుకున్నవా!'' తాగుడు వాసన వస్తున్న ఓ లోకల్ హీరో అడ్డుకున్నాడతన్ని.

''నేను ఆమెను ఏమీ అనలేదయ్యా, వంకాయలు ఎలాగమ్మా అని అడిగాను. ఆమె తాగి వుందండీ. అందుకే పిచ్చివేషాలేస్తోంది''.

''తాగి వుంటే పిచ్చిముండా, అని అంటావా''

''అది కాదండీ'' ఏదో చెప్పబోయాడతను.

''ఏది కాదండీ. ముందు పో ఇక్కణ్ణించి'' వీపులో చెయ్యి పెట్టి నెట్టాడొకడు. అక్కడున్న వాళ్లంతా ఒకటయ్యారు. కాకుల్లా అరుస్తున్నారందరూ. అవమాన భారంతో టమాట మరకలను దులుపుకుంటూ, ''ఆమె మీద పోలీసు కంప్లైంటు ఇస్తాను. నన్ను టమాటలతో కొట్టి అవమానపరుస్తుందా'' అన్నాడు కోపంగా.

''సాయంత్రమైతే అందరూ సారా తాగి వుంటారు. పోలీసు కంప్లైంట్ చేస్తే ఏంగాదు! పోలీసు వాళ్ళు కూడా లేడీస్‌కే సపోర్టు చేస్తరు. నీమీద ఉల్టా కేసయితది ఆడవాళ్లను బనాయించావని. పీక్కోలేక సావాలి మరి. ఫోపో'' అన్నాడొక బాగా తాగివున్న పెద్దమనిషి. షర్టు దులుపుకుంటూ వెళ్లిపోయాడతను బాధగా.

ఇల్లు చేరగానే, భార్య అతడి వాలకం చూసి విస్తుపోయింది. ''అదేమిటండీ. ఆ టమాట మరకలేంటి? కూరగాయలేవి? ఏం జరిగిందండీ'' వెంటవెంటనే ప్రశ్నలు వేసిందామె. జరిగింది చెప్పాడతను.

''మన ఊర్లోనే నయమండీ! కూరగాయల వాళ్లు ఎంత మర్యాదగా, అమ్మగారూ, అయ్యగారూ అంటూ నవ్వుతూ పలకరిస్తారు. ఏదైనా తెలిక అడిగినా నవ్వుతూ మర్యాదగా సమాధానం చెబుతారు, అయినా నేవెళతానంటే మార్కెటుకి, మీరే సంచి పట్టుకుని బయలుదేరారు''.

''ఇలా జరుగుతుందని ఎవడనుకున్నాడే అంతా నా ఖర్మ'' మథనపడుతూ అన్నాడతను.

''పనిమనిషి కుదిరేదాకా మీరిక మార్కెటుకి వెళ్లకండి. ఇంటి పనులు, బయట పనులు అంతా అదే చూసుకుంటుంది. ఈ పనిమనుషులతో ఇదే బాధ. అమ్మ చనిపోయింది. రెండ్రోజులలో మూడ్రోజుల్లోనో తిరిగి వస్తానని వారం కిందట వెళ్లింది. మన కష్టాలు దానికేం తెలుసు? పక్కింటి వనజాక్షితో చెప్పాను. రేపు వస్తుందట పనిమనిషి. అందాక మీ పని మీరు చూసుకోండి'' అందామె ఓదార్పుగా.

''అలాగే లేవే, నీ మాట వినకుండా, నాకు నచ్చిన కూరగాయలు తెచ్చుకుందామని వెళ్లాను. తగిన శాస్తి జరిగింది'' అన్నాడతను బాధగా.

* * *

మరుసటి సాయంత్రం కూడా ఎప్పటిలాగే బ్రాండి తాగుతూ పకోడి నంజుకుంటోంది పెంటమ్మ. సప్లై బాలయ్య వొగరుస్తూ పరిగెత్తుకుంటూ వచ్చాడు పెంటమ్మ దగ్గరికి. ''అత్తా! మీ కొడుక్కు యాక్సిడెంటయిందట ఉస్మానియాలో షెరీక చేసిండ్రట''

''ఏడరా? ఎక్కడరా'' అంటూ లబోదిబోమంది పెంటమ్మ మార్కెటు బయటికి వచ్చింది డబ్బులన్నీ తీసుకుని. బాలమ్మ కూడా ఆమె ననుసరించింది.

ఆటోలో బయలుదేరారు ఉస్మానియా హాస్పిటల్‌కు.

పెంటమ్మ ఆటో దిగి లోపలికి పరిగెత్తింది. బాలమ్మ ఆమె వెనకాలే పరిగెత్తింది.

''అయ్యా! నా కొడుకు పేరు రాజేశ్వర్. ఆక్సిడెంటయిందట ఎక్కడ ఏసినారో చెప్పండ్రి నీ కాలు మొక్కుత. ఒక్కడే కొడుకు నాకు ఏం జేతును? ఎట్ల సత్తును? ఏయేముడాల రాజన్నా! నా కొడుకుకు ఏమి గాకుంట సూడు తండ్రీ! అంటూ పిల్లికూనలా తిరుగుతూ, నెత్తినోరు కొట్టుకుంటున్నది పెంటమ్మ. బాలమ్మ ఓదార్చలేకపోతున్నది.

ఈ అల్లరి విని డాక్టరు గారే బయటికి వచ్చారు. అతడి పేరు డా. శివశంకర్. డాక్టరు గారు ఆమెను నిశితంగా పరిశీలించాడు. ఆమే! ముమ్మాటికీ ఆమే!! నిన్న తనను టమాటాలతో కొట్టి అవమానపర్చింది ఆమెనే. ఆమె ఏడుస్తూంటే డాక్టరు గారికి జాలి కలుగలేదు. నీకు జరగాల్సింది ఆ ఆక్సిడెంట్! ఎంతటి దుర్మార్గురాలు! అనుకుంటూ పెంటమ్మ దగ్గిరకొచ్చాడు.

''నీ కొడుకేనా రాజేశ్వర్?'' గట్టిగా అడిగాడు.

తల ఎత్తి డాక్టరు గారి వైపు చూసి, అలాగే నోరు తెరచింది. ఏడుపు ఆగిపోయింది. నిన్నరాత్రి జరిగిన సంగతి సినిమా రీలు లాగ మనస్సులో మెదిలింది. ఓ నిమిషం పాటు తిక్కతిక్కగా చూసి, టపీమని డాక్టరు గారి కాళ్లు దొరకబుచ్చుకుని ''అయ్యా నన్ను 'మాఫీ' చెయ్యి. నా కొడుకును బ్రతికించు. ఇంకెప్పుడట్లా చేయను'' అంటూ లెంపలేసుకుని గట్టిగా ఏడ్చింది పెంటమ్మ.

''అవును అవసరమొస్తే కాళ్ళు, కాకపోతే రాళ్ళు. నిన్న సాయంత్రం ఎట్లా వుంది నీ వాలకం! తాగి వున్నావు, కన్నుమిన్ను కానరావట్లేదంటే కన్నుకొడుతున్నట్లుగా మాటమార్చి, అల్లరిపెట్టి, నన్ను టమాటలతో కొడతావా? నేను ఇంటికి వెళ్లిపోతున్నాను. నీ కొడుకును నీ మాయమాటలతో బ్రతికించుకో'' అన్నారు డాక్టరు గారు కోపంగా.

''అయ్యా. అంతమాటనకు. నీ చేతుల్లోనే వుంది నా కొడుకు ప్రాణం''

''ఛ. ఏడవకు. నీ దగ్గిర కొనడానికి వచ్చేవాళ్లందరు పురుగులు కారు. మనుష్యులు! వాళ్లను పురుగుల కంటే హీనంగా చూసి మాట్లాడవద్దు. నీ కష్టమర్లే నీకు దేవుళ్లు! వాళ్లు కొనకపోతే నీవు మలమల మాడి చస్తావు! లక్షల కోట్ల వ్యాపారం చేసేవాళ్లున్నారు. వాళ్లెంత మర్యాదగా మాట్లాడతారు కస్టమర్లతో. ఈ గర్వపు మాటలు ఇకనుండైనా మానుకో. అంటూ రాజేశ్వర్‌ను అడ్మిట్ చేసిన ఇంటెన్సివ్‌కేర్ యూనిట్ వైపు నడిచాడు.

* * *

ఇరవై రోజులు గడిచాయి. రాజేశ్వర్‌ను డిశ్చార్జి చేశారు. కొడుకును తీసుకుని డాక్టర్ శివశంకర్ చాంబర్లో ప్రవేశించింది పెంటమ్మ.

''అయ్యా రాత్రింబవళ్లు కంటికి రెప్పలా కాపాడి నా కొడుకును బతికించారు. మీ రుణం ఎట్లా తీర్చుకోవాలో'' అంది చేతులు జోడించి కన్నుల్లోంచి నీరు కారుతుండగా.

డా. శివశంకర్ ఇంకేం పర్వాలేదు వెళ్లండి అన్నట్లుగా ఓ చిరునవ్వు నవ్వాడు. ★



## బహు 'రూపా'లు...

రూపా గంగూలీ గుర్తుందిగా...మహాభారత్‌లో ద్రౌపది. ఇప్పుడు సంగీత ప్రపంచంలో వార్తల్లో వ్యక్తి అయింది. రూపా మంచి గాయని అన్న విషయం చాలామందికి తెలీదు. పరాయిభాషలవారిని ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుండే తెలుగు చిత్రపరిశ్రమ కొన్నేళ్ల క్రితం కృష్ణ పక్కన ఆమెను నాయికగా వేయించింది. అందులో ఒక పాట కూడా పాడించింది. రూపా ఇప్పుడు పూర్తి స్థాయిన ఒక మ్యూజిక్ ఆల్బం తీసింది. రవీంద్రుని గీతాల గుచ్ఛమిది. తను అద్భుతంగా పాడిందని సంగీతజ్ఞులు ప్రశంసిస్తున్నారు. రూపాకు శాస్త్రీయసంగీతంలో మంచి ప్రవేశముంది. బెంగాలీ సినిమా పరిశ్రమలో ఇప్పుడు దేదీప్యమానంగా వెలుగుతున్న రీతూపర్ణఘోష్ సినిమా బరీవాలీలో కూడా రూపా పాట పాడింది. టేస్టున్న మనిషి. అందుకే చెత్తాల్ చెదారాలేవీ పాడటంలేదు.